www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -225 సోమవారం 28 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 - వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నగర అభివృద్ధి బాధ్యత కాంగ్రెస్‌దే

**మూసీ పునరుజ్జీవాన్ని ఎవరూ ఆపలేరు**

**ప్రాజెక్టుకు యాదవులు సహకరించాలి**

**సదర్ ఉత్సవాలను గ్రామాలకు విస్తరించాలి ప్రభుత్వంలో యాదవ సోదరులకు సముచిత స్థానం**

**సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సదర్ సమ్మేళనానికి ప్రారంభోత్సవం**



హైదరాబాద్(ప్రజావినికిడి, :
ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్‌దే అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెల్లడించారు. మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచబోతున్నామని, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును ఎవరూ ఆపలేరని ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజలు ఇప్పటివరకు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని, మూసీ పునరుజ్జీవ కార్యక్రమానికి యాదవులు సహకరించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పాం. మాటిచ్చినట్లుగానే ఇక నుండి సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని యాదవులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, యాదవ సోదరులు అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు.



# రేవ్ పార్టీ కాదు.. ఫ్యామిలీ దావత్

- దీపావళికి ఇంట్లో పార్టీ చేసుకోవాలంటే పర్మిషన్ కావాలా?
- ఎలాంటి డ్రగ్స్ దొరకలేదని చెప్తూనే.. కేసు ఎలా పెడతారు?
- అది ఫామ్‌హౌస్ కాదు..నా బావమరిది ఉండే ఇల్లు
- రాజకీయంగా ఎదుర్కోలేకే కేసుల కుట్ర
- అక్రమ కేసులు బనాయించి దెబ్బతీసేందుకు సర్కారు యత్నం
- ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టీకరణ
- కేసీఆర్ నేర్పిన ఉద్యమ బాటలోనే నడుస్తామని వెల్లడి

2లో.

# బావమరిది ఫామ్‌హౌస్‌లోనే రేవ్ పార్టీలు నిర్వహిస్తారా?



**బండి నిలదీత**

**డ్రగ్స్ తీసుకొని దొరికినా కేటీఆర్ బుకాయిస్తాడేమోనని ఆగ్రహం**

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ జరపాలని డిమాండ్**

హైదరాబాద్(ప్రజావినికిడి, :
తన బావమరిది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ, డ్రగ్స్ దొరికిన ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏం సమాధానం చెబుతారని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది ఫామ్ హౌస్‌లోనే రేవ్ పార్టీల నిర్వహణా? అని మండిపడ్డారు. డ్రగ్స్ తీసుకొని దొరికినా కేటీఆర్ బుకాయిస్తాడేమోనని ఎద్దేవా చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇక్కడి సీసీ ఫుటేజీ, ఆధారాలు ధ్వంసం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న వారు ఎంతటి వారైనా అరెస్ట్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.ఈ కేసులో సుద్దపూసను కావాలనే తప్పించారనే ప్రచారం సాగుతోందని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కాంప్రమైజ్ పాలిటిక్స్ చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

# సైబర్ నేరాలపై జాగ్రత్త

**సురక్షిత డిజిటల్ భారత్ రూపకల్పనకు అందరూ కలిసి రావాలి మన్ కీ బాత్‌లో మోడీ**

**ఆర్‌టిసి ఎండి సజ్జనార్ వీడియోను పంచుకున్న ప్రధాని**



న్యూఢిల్లీ ప్రజావినికిడి, : ‘డిజిటల్ అరెస్టు’ల సైబర్ నేరానికి పాల్పడుతూ జనాన్ని లక్ష్యం చేసుకునే వంచకుల గురించి ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం తన నెలవారీ ‘మన్ కీ బాత్’లో అప్రమత్తం చేశారు. అటువంటి కుంభకోణం ఎదురైనప్పుడు ‘ఆగండి, ఆలోచించండి, చర్య తీసుకోండి’ అనే మంత్రాన్ని అనుసరించవలసిందిగా ప్రజలకు ప్రధాని విజప్తి చేశారు. ఆ చర్యలు వారికి డిజిటల్ భద్రత సమకూరుస్తాయని మోడీ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాష్ట్రాలతో కలసి దర్యాప్తు సంస్థలు పని చేస్తున్నాయని ఆయన చెప్పారు. అయితే. ఈ నేరం నుంచి స్వీయ రక్షణకు చైతన్యం కీలకం అని ప్రధాని ఉద్ఘాటించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, భగవాన్ బిర్సా ముండా 150 జయంత్యుత్సవాలను నిర్వహించాలని దేశం నిర్ణయించిందని కూడా ప్రధాని వెల్లడించారు.

మిగతాది 2లో...



2లో.

# గ్రూప్-1 మెయిన్స్ ప్రశాంతం

**ఆఖరి రోజు పరీక్షకు 67.3% హాజరు ఈ నెల 21నుంచి 27వరకు సాగిన పరీక్షలు రెండు కాలేజీల్లో మాస్ కాపీయింగ్ ఘటనలు, అభ్యర్థులపై చర్యలు**


# జన్వాడలో విందు కలకలం

## కెటిఆర్ బావమరిది రాజ్ పాకాలకు చెందిన ఫాంహౌస్‌లో పార్టీ

- ఆయన స్నేహితుడికి కొకైన్ పరీక్షలో పాజిటివ్
- ఇద్దరిపైనా పలు కేసుల నమోదు
- పన్ను చెల్లించని మద్యం, పేకముక్కలు, కాయిన్ల పట్టివేత
- కేటీఆర్ ఇద్దరు బావమరుదుల ఇళ్లలోనూ సోదాలు
- అడ్డుకోబోయిన భారాస నేతలు.. తీవ్ర ఉద్రిక్తత..
- రాత్రి వరకు కొనసాగిన తనిఖీలు

హైదరాబాద్(ప్రజావినికిడి, :
నగర శివారులోని జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరుగుతున్న విందును శనివారం రాత్రి పోలీసులు భగ్నం చేశారు. ఈ పార్టీలో విదేశీ మద్యం సహా, భారీగా దేశీయ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ బావమరిది రాజ్ పాకాలకు చెందిన ఫాంహౌస్‌లో పార్టీ జరుగుతున్నట్లు పోలీసులకు విశ్వాసనీయ సమాచారం అందడంతో రంగంలోకి దిగిన సైబరాబాద్ ఎస్ఒటి, ఎక్సైజ్ పోలీసులు ఫామ్‌హౌస్‌లో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు

మిగతాది 2లో...








# మహిళలకు లక్షకోట్ల వడ్డీ లేని రుణాలు

**ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎంఎస్ఎంఈ పార్కులు: భట్టి**

ఖమ్మం ప్రజావినికిడి, : రాష్ట్రంలోని మహిళలకు ఈ ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీలేని రుణాలను అందించనున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.ఖమ్మం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీలేని రుణాలు నిలిపివేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని పున:ప్రారంభించామని చెప్పారు.

మిగతాది 2లో...

# రేవ్ పార్టీ కాదు.. ఫ్యామిలీ దావత్

హైదరాబాద్‌ప్రజావినికిడి, :
బీఆర్‌ఎస్ పార్టీని, తమను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతూ కుట్రలకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మండిపడ్డారు. తనను ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. జైళ్లకు పంపినా, ఎక్కడికి పంపినా తాము ఉద్యమ బాటలో నడుస్తామని.. చావుకు తెగించి ఉద్యమం చేశామని, ఈ కేసులకు, చిల్లర ప్రయత్నాలకు భయపడబోమని స్పష్టం చేశారు. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో జరిగిన పార్టీపై కేసు నమోదైన నేపథ్యంలో కేటీఆర్ ఆదివారం రాత్రి మీడియాతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..
"తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వరుస వైఫల్యాలు, ఆరు గ్యారంటీలు, రేవంత్ బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్లు, సివిల్ సప్లైస్ స్కామ్‌పై బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ధీరోదాత్తంగా పోరాటం చేస్తున్నారు. వాటిపై మాకు సమాధానం చెప్పే పరిస్థితి ప్రభు త్వానికి లేదు. చేతనైతే రాజకీయంగా తలబడండి. శాసనసభ పెట్టండి. రుణమాఫీ కావచ్చు.. మూసీ సుందరీకరణ కావచ్చు.. ఆరు గ్యారంటీల అమలు కావచ్చు.. ప్రతి అంశం మీద సావధానంగా చర్చించి మిమ్మల్ని ఎండగట్టడానికి కేసీఆర్ ఆధ్వర్యంలో సిద్ధంగా ఉన్నాం. కానీ ఈ రకంగా గొంతునొక్కి, ఇష్టమొచ్చినట్లు కేసులు పెట్టి.. రాజకీయంగా మా కుటుంబ సభ్యులను వేధించి ఏదో సాధిస్తామని అనుకుంటే మీరు సాధించేది ఏమీ ఉండదు.

నా బావమరిదికి నెగెటివ్ వచ్చిందిగా..
దీపావళికి ఒక ఇంట్లో దావత్ చేసుకోవాలంటే పర్మిషన్ తీసుకోవాలంట. మా బావమరిది రాజ్ పాకాల జన్వాడ రిజర్వ్ కాలనీలో కొత్త ఇల్లు కట్టుకున్నారు. అది ఫామ్‌హౌస్ కాదు.. నా బావమరిది నివాసం ఉండే ఇల్లు. రాజ్ పాకాల ఏం తప్పు చేశాడు. తన సొంతింట్లో దావత్ చేసుకుంటే రేవ్ పార్టీ అని పేరుపెట్టి.. దాన్నో సినిమా చేశారు. ఆ పార్టీలో మా బావమరిది తల్లి, చిన్న పిల్లలు కూడా ఉన్నారు. పార్టీలో ఉన్నది ఎవరో పురుషులు, మహిళలు కాదు.. భార్యాభర్తలు. పొద్దున నాలుగు మందు బాటిళ్లు దొరికాయని ఎక్సైజ్ కేసు పెట్టారు. కానీ సాయంత్రానికి డ్రగ్స్ కేసుగా మారిపోయింది. ఎన్డీపీఎస్‌లో 25, 27, 29 సెక్షన్లు పెట్టారు. అసలు ఆ సెక్షన్లు ఏమిటి? సప్లయర్, కన్సంప్షన్, కోహోస్ట్ అని పెట్టారు. అసలు సప్లయర్ అనే సెక్షన్ పెట్టాలంటే అక్కడ డ్రగ్స్ దొరికి ఉండాలి. లేదా ఎవరో ఒకరు సప్లై చేసి ఉండాలి. అసలు డ్రగ్సే దొరకలేదని మీరే చెబుతున్నారు. ఇంకా కేసు ఎలా పెడతారు? అక్కడ 14 మందికి టెస్ట్ చేస్తే 13 మందికి నెగెటివ్ వచ్చింది. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన ఒక్కరు కూడా.. ఆయన ఎక్కడ తీసుకున్నాడో తెలుసుకోకుండా ఎలా కేసు పెడతారు? మత్తుపదార్థం దొరికిందా? ఏ రకంగా బద్నాం చేస్తారు?
కుటుంబ కార్యక్రమాన్ని రేవ్ పార్టీ అంటూ కొందరు పైశాచిక ఆనందం పొందుతున్నారు. నేను అక్కడ లేకున్నా నా పేరుతో అడ్డగోలుగా వార్తలు ప్రచారం చేస్తున్నారు. ప్రజాజీవితంలో ఉంటే మాపై ఎలాంటి మాటలైనా అడ్డగోలు ప్రచారం చేయవచ్చా? అది రాజ్ పాకాల ఇల్లు, ఫాంహౌజ్ కాదు. కుటుంబ సభ్యులను పురుషులు, మహిళలు అంటూ చెప్పి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఈ 21 గంటలు పరిశోధించి పట్టుకున్నది ఏమిటి? అక్కడ ఏం లేదని చాలా స్పష్టంగా అధికారులే చెప్పారు, అయినా ఎందుకీ దుష్ప్రచారం. రాజ్ పాకాలకు డ్రగ్స్ టెస్ట్ చేస్తే నెగిటివ్ వచ్చింది. అయినా ఆయనపై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అయినా ఎన్డీపీఎస్ కేసు ఎలా పెడతారు? ఉదయం ఇచ్చిన పంచనామాకు, ఎఫ్ఐఆర్‌కు తేడా ఎలా వచ్చింది? బాంబులు అని చెప్పి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదు. అక్రమ కేసులు పెట్టినా, జైళ్లకు పంపినా.. మమ్మల్ని ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా పోరాటాన్ని ఆపబోం. రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం. మీరిచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, ప్రజలను మోసం చేయడాన్ని ప్రజల్లోకి తీసుకెళతాం. కేసీఆర్ నేర్పిన ఉద్యమ బాటలో నడుస్తాం." అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సస్పెన్షన్ ఎత్తివేయాలి




**39మంది స్పెషల్ పోలీసులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి**

**సస్పెన్షన్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగావివిధ బెటాలియన్లలో నిరసన**

**నల్లగొండ, సిరిసిల్లలో కానిస్టేబుళ్ల కొవ్వొత్తుల ర్యాలీ**

హైదరాబాద్‌ప్రజావినికిడి, :
తమ సహోద్యోగులలో 39 మందిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ బెటాలియన్లలో కానిస్టేబుళ్లు ఆదివారం నిరసనకు దిగా రు. వారిని వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో 12వ బెటాలియన్‌కు చెందిన తెలంగాణ స్పెషల్ పోలీస్ (టిజిఎస్‌పి) కానిస్టేబుళ్లు నిరసన తెలిపారు. తమ ఫిర్యాదులను అధికారులు పరిష్కరించడం లేదని భావించిన పోలీస్ యంత్రాంగంలో పెరుగుతున్న అసంతృప్తిని ఈ నిరసన హైలైట్ చేసింది. తమ డిమాండ్లను నెరవేర్చే వరకూ ఆందోళన కొనసాగిస్తామని కానిస్టేబుళ్లు స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ బెటాలియన్‌కు చెందిన తెలంగాణ స్పెషల్ పోలీసులు ఆదివారం రాత్రి జి ల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వ, 4వ, 5వ, 6వ, 12వ, 13 వ, 17వ పోలీస్ బెటాలియన్లలోని 39 మందిపై శనివారం విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని వా రు డిమాండ్ చేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సస్పెన్షన్‌కు గురైనవారిలో ఆరుగురు సిరిసిల్లలో ని 17వ బెటాలియన్ స్పెషల్ పోలీసులున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ పోలీస్ ప్రతినిధులు మాట్లాడుతూ డాలని, కర్నాటక, తమిళనాడు పోలీసుల మాదిరిగా తమకు నిబంధనలు అమలు చేయాలని కో రారు. రాష్ట్ర వ్యాప్తంగా సస్పెన్షన్‌కు గురైన 39 మందిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు.

# నగర అభివృద్ధి బాధ్యత కాంగ్రెస్‌దే

**(మొదటి పేజి తరువాయి)**
ఆదివారం హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సదర్ సమ్మేళన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కీలకమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. పశువులను పూజించడం యాదవుల ప్రత్యేకత అని కొనియాడారు. సదర్ అంటే యాదవుల ఖదర్ అని అన్నారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలని తెలిపారు. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారని, ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో




యాదవ సోదరులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిస్తామని అన్నారు. యాదవ సోదరులకు రాజ్య సభలో కూడా ప్రాతినిధ్యం కల్పించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. యాదవులు రాకీయంగా ఎదగాలని యువ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ కు పంపించామని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.
ముషీరాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ ను గెలిపించి ఉంటే ఆయన మంత్రి అయ్యేవారని అన్నారు. అంజన్ కుమార్ యాదవ్ ఓడిపోయినప్పటికీ ఆయన కుటుంబానికి తగిన ప్రాధ్యానం కల్పించామన్నారు. శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు. అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడి ధర్మం గెలిచింది. యాదవ సోదరులు కూడా ధర్మం వైపు నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై జాగ్రత్త

**(మొదటి పేజి తరువాయి)**
సర్దార్ పటేల్ 150 జయంత్యుత్సవం ఈ నెల 31న మొదలు కానుండగా, బిర్సా ముండా జయంత్యుత్సవం నవంబర్ 15 నుంచి జరుగుతుందని మోడీ తెలియజేశారు. ఈ నెల 31న సర్దార్ పటేల్ జయంత్యుత్సవం దీపావళి పండగతో పాటే జరగనుండడంతో ఈ ఏడాది 'రన్ ఫర్ యూనిటీ' (సమైక్యత కోసం పరుగు) కార్యక్రమాన్ని మంగళవారం (29న) నిర్వహించనున్నట్లు మోడీ తెలిపారు. ఆ మహోన్నతులు ఇద్దరూ ముండా, పటేల్ వివిధ సవాళ్లను ఎదుర్కొన్నారని, కానీ వారి లక్ష్యం ఒకటేనని, అది 'దేశ సమైక్యత' అని ఆయన తెలిపారు. 'నా జీవితంలో ఎక్కువగా గుర్తుంచుకోదగిన క్షణాలు ఏమిటని మీరు నన్ను అడిగితే, నాకు అనేక సంఘటనలు గుర్తు ఉన్నాయి, కానీ వాటిలో ఒక క్షణం అత్యంత ప్రత్యేకమైనది. నిరుడు నవంబర్ 15న ఆ క్షణం చోటు చేసుకున్నది. భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఝార?ండ్‌లోని ఆయన జన్మస్థలం ఉలిహాటు గ్రామానికి వెళ్లాను. ఆ పర్యటన నాపై అమిత ప్రభావం చూపింది' అని మోడీ తెలియజేశారు. ఆ పవిత్ర ప్రదేశంలో తన శిరస్సు వంచి ప్రణామం చేసిన తొలి దేశ ప్రధాని తానేనని మోడీ చెప్పారు. 'ఆ క్షణంలో స్వాతంత్ర్యోద్యమ శక్తిని గ్రహించడమే కాకుండా ఈ భూమి బలంతో అనుసంధానమయ్యే అవకాశం కూడా నాకు కలిగింది' అని ఆయన తెలిపారు. ఈ మహోన్నత వ్యక్తుల 150వ జయంత్యుత్సవాలు జాతీయ స్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ప్రజల భాగస్వామ్యం ఈ ప్రచార ఉద్యమానికి జీవం పోస్తుందని ఆయన అన్నారు. డిజిటల్ అరెస్టు సైబర్ నేరాన్ని ఎత్తిచూపేందుకు ఒక బాధితునికి, ఒక వంచకునికి మధ్య జరిగిన సంభాషణను కూడా ప్రధాని మోడీ తన 'మన్ కీ బాత్'లో పంచుకున్నారు.

'డిజిటల్ అరెస్టు ఫోన్ కాల్స్ చేసే వంచకులు కొన్ని సార్లు పోలీసులు, సిబిఐ, నార్కోటిక్స్, ఒక్కొక్కసారి ఆర్‌బిఐ వంటి వివిధ పేర్లను ఉపయోగించుకుంటూ ఎంతో నమ్మకంగా బోగస్ అధికారుల వలె సంభాషిస్తుంటారు. 'మన్ కీ బాత్' శ్రోతలు అనేక మంది ఆ విషయమై మనం చర్చించాలని ఆకాంక్షించారు' అని మోడీ తెలియజేశారు. 'ఆ వంచక ముఠాలు ఎలా పని చేస్తుంటాయో మీకు చెబుతాను. ఈ ప్రమాదకర గేమ్ ఏమిటి? దానిని అవగాహన చేసుకోవడం మీకు అత్యంత ప్రధానం' అని ఆయన అన్నారు. అటువంటి వంచకుల విధానాన్ని మోడీ వివరిస్తూ, వారు ముందుగా వ్యక్తిగత సమాచారం సేకరించి, తరువాత తమ రెండవ యత్నంగా భయ వాతావరణం సృష్టిస్తుంటారని చెప్పారు. 'మీరు క్రితం నెల గోవా వెళ్లారు, మీరు వెళ్లలేదా? మీ కుమార్తె ఢిల్లీలో చదువుకుంటోంది, సరేనా? వారు మీ గురించి అటువంటి సమాచారం ఎంతగానో సేకరించి మిమ్మల్ని విస్మయపరుస్తారు. రెండవ యత్నంగా భయ వాతావరణం సృష్టి%ద% యూనిఫామ్, ప్రభుత్వ కార్యాలయం సెటప్. చట్టం సెక్షన్లు. వారు ఫోన్‌లోనే అంతగా మిమ్మల్ని భయపెడతారు.

# గ్రూప్-1 మెయిన్స్ ప్రశాంతం

హైదరాబాద్‌ప్రజావినికిడి, :
రాష్ట్రంలో వారం రోజుల పాటు జరిగిన గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఆదివారం సాయంత్రం 5 గంటలతో పూర్తయ్యాయి. మొత్తం 563 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు 31,383 అభ్యర్థులతో పాటు హైకోర్టు ఆదేశాల మేరకు స్పోర్ట్ కోటాలో మరో 20మంది అదనంగా మెయిన్స్ ప రీక్షలు రాసేందుకు టిజిపిఎస్‌సి అనుమతి ఇచ్చిం ది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాల ను కేటాయించారు.
అన్ని కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు ప ర్యవేక్షించారు. కాగా, సివిఆర్ కాలేజీ ఘటనలో మాస్ కాపీయింగ్ పాల్పడుతూ ఓ మహిళా అభ్యర్థిని పట్టుపడగా, మరో రోజు నారాయణమ్మ కాలేజీలో ఓ అభ్యర్థినిని అధికారులు పట్టుకున్నారు. మాస్ కాపీయింగ్ పాల్పడిన ఇద్దరి ఆన్సర్ షీట్‌కు అధికారులు స్వాధీనం చేసుకుని వారిని డీబార్ చే శారు. ఈ మేరకు టిజిపిఎస్‌సి మాస్ కాపీయింగ్ కు పాల్పడిన అభ్యర్థిపై చర్యలు చేపట్టింది.
గూప్1 మెయిన్స్ పరీక్షలకు చివరి రోజు 67.3 శాతం హాజరు నమోదైంది. ఆదివారం జరిగిన పే పర్4 తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అవతవరణ ప రీక్షకు 21,151 మంది అభ్యర్థులు హాజరైనట్లు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011 సంవత్సరంలో గ్రూప్ మెయిన్స్ పరీక్షలు జరుగగా, మళ్లీ ఇప్పుడే మెయిన్స్ పరీక్షలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను టిజిపిఎస్‌సి విజయవంతంగా నిర్వహించింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ రెండు సార్లు రద్దు కాగా, మూడోసారి విజయవంతంగా పరీక్ష నిర్వహించిన మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేశారు. కాగా, ఈ నెల 21 నుంచి ఆదివారం వరకు విజయవంతంగా టిజిపిఎస్‌సి మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది.

# మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేన్‌రెడ్డి కన్నుమూత



హైదరాబాద్/ నల్లకుంట: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేన్‌రెడ్డి (81) కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన సోమాజి గూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. కళాశాల రోజుల నుంచి రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ఇంద్రసేన్‌రెడ్డి 1960 దశకం మొదట్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి యూని యన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1972లో ఉమ్మడి ఏపీ యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆయన 1975లో జాతీయ యువ జన కాంగ్రెస్‌కు ఎంపికయ్యారు. ఏపీసీసీ ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఇంద్ర సేన్‌రెడ్డి ఏఐసీసీ సభ్యుడిగా, ఏపీ స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్‌గా, టి. అంజయ్య మంత్రివర్గంలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, ఏపీఐడీసీ చైర్మన్‌గా పలు బాధ్యతలు నిర్వర్తించారు.

## సీఎం సంతాపం

మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేన్‌రెడ్డి మృతి పట్ల ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా ఎంతో సేవ చేసిన ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు కూడా సంతాపం వ్యక్తం చేశారు.

# మహిళలకు లక్షకోట్ల వడ్డీ లేని రుణాలు


ప్రతి ఏటా మహిళా సంఘాలకు రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ రుణాలకు ప్రభుత్వమే పూర్తిస్థాయిలో వడ్డీ చెల్లిస్తుందన్నారు. మహిళలు తీసుకున్న రుణాలతో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయాలని, దీనికోసం అవసరమైన శిక్షణ, తోడ్పాటును కూడా ప్రభుత్వమే అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎసఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంఘాలు చేసే ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ మహిళల అభివృద్ధి దేశానికి ఆదర్శంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

# జన్వాడలో విందు కలకలం

**(మొదటి పేజి తరువాయి)**
.ఈ పార్టీలో 22 మంది పురుషులు, 16 మంది మహిళలతో కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పార్టీ జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ముందస్తు అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతోపాటు విందులో విదేశీ మద్యం, నిషేదిత గేమింగ్ వస్తువులు వినియోగించారని పోలీసులు తెలిపారు. విదేశీ మద్యం సహా, భారీగా లిక్కర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్లేయింగ్ కార్ట్, ప్లాస్టిక్ కైన్స్ సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 10.5 లీటర్ల విదేశీ మద్యం, 10 లూజ్ ఇండియన్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై ఎక్సైజ్ యాక్ట్, ఎన్‌డిపిఎస్ యాక్ట్, గేమింగ్ యాక్ట్‌లోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. జన్వాడ ఫామ్‌హౌస్ కేసు విచారణ జరుగుతుందని సైబరాబాద్ డిసిపి శ్రీనివాస్ తెలిపారు. శనివారం అర్ధరాత్రి మొకిలా ఫామ్‌హౌస్‌పై ఎస్‌ఒటి, ఎక్సైజ్ పోలీసులు దాడి చేశారని తెలిపారు. రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో 22 మంది పురుషులు, 16 మంది మహిళలను గుర్తించినట్లు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. విదేశీ మద్యంతో పాటు గేమింగ్ సంబంధిత అంశాలు గుర్తించినట్లు తెలిపారు. గేమింగ్ సంబంధిత అంశాలపై విచారణ జరుగుతుందని అన్నారు. పురుషులకు డ్రగ్ పరీక్షలు నిర్వహించామని ఒకరికి కొకైన్ పాజిటివ్ వచ్చిందని వెల్లడించారు.
అయితే విందులో పాల్గొన్న మహిళలు పరీక్షలకు నిరాకరించినట్లు డిసిపి తెలిపారు. ఎఫ్‌ఐఆర్‌లో రెండవ నిందితుడిగా పేర్కొన్న విజయ్ మద్దూర్‌కి కొకైన్ సేవించిన పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్(ఎన్‌డిపిఎస్), 1985 చట్టంలోని 25,27, 29 కేసు నమోదు చేశారు. మొకిలా పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కోటేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు ఈ కేసులో ఎ1గా రాజ్ పాకాల, ఎ2గా విజయ్ మద్దూరిపై కేసు నమోదు చేశారు. దీంతో పాటు తెలంగాణ గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3, 4 ప్రకారం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జాన్వాడ ఫామ్‌హౌస్ పార్టీపై విచారణ కొనసాగుతోందని సైబరాబాద్ డిసిపి శ్రీనివాస్ వెల్లడించారు. నందినగర్‌లోని కెటిఆర్ నివాసం వద్ద, రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్ దగ్గర కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఫామ్‌హౌజ్ ఘటన నేపథ్యంలో సోదాల కోసం వెళ్లిన పోలీసులు బిఆర్‌ఎస్ నేతలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారికి అదుపులోకి తీసుకున్నారు. కెటిఆర్ నివాసం వద్దకు ఆదివారం మధ్యాహ్నం భారీగా చేరుకున్న పోలీసులు బలవంతంగా లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసనలు తెలిపారు. సెర్చ్ వారెంట్ లేకుండా లోనికి వెళ్లేందుకు పోలీసులు యత్నించడంతో వారిని అడ్డగించారు. ఈ క్రమంలో బిఆర్‌ఎస్ నేతలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రికత్త వాతావరణం నెలకొంది. నందినగర్ కెటిఆర్ నివాసం వద్ద పోలీసులు ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, అడ్డుకున్న బిఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్‌తో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది..

### ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత భర్త నాగరాజు కు 2,50,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కాస్ బాగ్ కు చెందిన శ్రీలత గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,50,000(రెండు లక్షల యాబై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్న సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఒలింపిక్ సంఘం ఎకెఎఫ్ఐ సభ్యులు అబ్జర్వర్ లుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా మహేందర్ రెడ్డి,కోశాధికారి గా రవి ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన కాసాని వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ,తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీకి తను సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సదర్ గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ మరియు గోపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అలాగే యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "ఎమ్మెల్యే శంకర్" కలల సౌదానికి "శ్రీకారం"

**షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శ్రీకారం..**

**చక చకా సాగుతున్న భవన నిర్మాణ పనులు..**





ప్రజావినికిడి,(షాద్ నగర్): ఎమ్మెల్యే ఆశలు ఫలించు తరుణం ఆసన్నమైంది.. తాను చదువుకున్న కళాశాలను పునర్నిర్మించి షాద్ నగర్ రాజకీయ చరిత్రలో పేదల విద్యాచక్రాన్ని తిప్పేందుకు వీర్లపల్లి శంకర్ సిద్ధమయ్యారు. ఆదివారం షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కళాశాల భవన నిర్మాణానికి పునాది తీసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, భీష్మ కిష్టయ్య, ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన గావించిన ఎమ్మెల్యే శంకర్..తాజాగా భవన నిర్మాణానికి పునాది కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా జెసిబి వాహనాలకు ఆయన కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆలోచనత్మకంగా అన్ని తరాలు గుర్తుపెట్టుకునే విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా భవనాన్ని నిర్మించి ప్రభుత్వానికి అందజేసే విధంగా కృషి చేస్తున్నారు.దాదాపు 8 నుండి 10 కోట్ల ప్రాజెక్టు ఇది. అన్ని వసతులతో అంగరంగ వైభవంగా విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఎంతోమంది తన అనుచరులు అభిమానులు పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకులు జర్నలిస్టులు అందరి సహకారంతో కలిసి ఈ భవన నిర్మాణానికి ఆయన ముందడుగు వేశారు.తాజాగా జూనియర్ కళాశాల ఖాళీ స్థలంలో కళాశాల భవన నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికను స్వయంగా పరిశీలించారు. ఈరోజు పునాది వేసేందుకు పనులు మొదలుపెట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి,రఘు, ఇద్రిస్,బాలరాజు గౌడ్, ముబారక్,అగ్గనూర్ బస్వం,మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, మహమ్మద్ ఇబ్రహీం, కుమార్,అన్వర్, కౌన్సిలర్ సర్వర్ పాష, సయ్యద్ ఖదీర్, లింగారెడ్డిగూడెం అశోక్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ నుండి ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ సదర్ సమ్మేళనం కు బయలుదేరిన భూపతి సాయి యాదవ్..

**సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**








ప్రజావినికిడి,(నాగోల్): ఇవాళ(ఆదివారం) హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ సదర్ సమ్మేళనం జరిగింది.ఈ సదర్ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మంత్రి పొన్నం ప్రభాకర్,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిదని ప్రశంసించారు.ఇక నుంచి ప్రతీ ఏడాది సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సదర్ అంటే యాదవుల ఖదర్ అని ఉద్ఘాటించారు. యాదవులు రాకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు పంపించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తామని మాటిచ్చారు.ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడాలని కోరారు. ఏ శక్తులు అడ్డువచ్చినా హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీది అని తెలిపారు. యాదవ సోదరులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు.ఆనాడు ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్‌ను గెలిపించి ఉంటే..యాదవుల వైపు నుంచి మంత్రిగా నిలబడేవారని చెప్పారు. ఆయన ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండాలని అనిల్‌కు రాజ్యసభ ఇచ్చానని గుర్తుచేశారు.యాదవ సోదరులారా ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఒడిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భూపతి సాయి యాదవ్,రఘు యాదవ్,పాండు రెడ్డి మధు యాదవ్,నరేష్ యాదవ్,మిత్రబృందం పాల్గొన్నారు.

## కమ్యూనిజం సిద్ధంతానికి అడ్డ అనుకున్న ప్రాంతంలో కూడా కమలాన్ని ఆదరిస్తున్న ప్రజలు..

**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి మోడీ ప్రభుత్వంతోనే సాధ్యం..**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా సభ్యత్వ నమోదు..**

**ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యత్వ నమోదు ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని, అనంతరం మెంబర్షిప్ కార్యక్రమం లో పాల్గొన్నారు.వారితో పాటు సభ్యత్వ నమోదు ఇంచార్జి గోపి,రాజేష్,పుల్లా రావు,సోమ సుందర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర పార్టీ నిర్ణయించిన మెంబర్షిప్ లక్ష్యాన్ని ఇల్లందు నియోజకవర్గం నాయకులు పూర్తి చేసిన సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రాంతంలో కూడా బీజేపీ మెంబర్షిప్ ఎంతో ఉత్సాహంగా కొనసాగితుందని,ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తుందని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రజలకు హామీలు ఇవ్వడమే కానీ నెరవేర్చడం లేదని విమర్శించారు.అదేవిదంగా గతంలో బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది కాబట్టే ప్రజలు సరైన బుద్ధి చెప్పారని, భవిష్యత్ లో కూడా తెలంగాణా లో బీఆర్ఎస్ కి స్థానం లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.కాబట్టి దేశం లో అత్యధికమైన మెంబర్లుగా ఉన్న పార్టీ బీజేపీ అని,దేశ అభివృద్ధి,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని అన్నారు.
2047 వరకు అభివృద్ధి దేశం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని,ఇందులో భాగంగా అందరూ బీజేపీ లో సభ్యులుగా చేరి,వికసిత్ భారత్ నిర్మాణం లో భాగస్వాములు అవ్వండని అన్నారు.
ఈ కార్యక్రమం లో భాగంగా అనేక రకాల వర్గాల ప్రజలు బీజేపీ లో చేరారు.

## మమ్మల్ని బతకనివ్వరా.. చంపేస్తారా..?

### షాద్ నగర్ లో డిటోనేటర్ల పేలుడుతో కంపించిన ఇండ్లు

**భయం గుప్పిట్లో శ్రీ బాలాజీ టౌన్ షిప్..! - ఇళ్ల నుండి బయటకు పరుగులు తీసిన స్థానికులు**

**పేలుళ్లు ఆపుతారా.. లేదా? అంటూ పోలీసులను ఆశ్రయించిన స్థానికులు**

**సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై బలరాం తదితర సిబ్బంది**

**సంఘటన స్థలానికి స్థానికులతో కలిసి వెళ్లిన బిజెపి నేత "పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి"**

**శంషాబాద్ డిసిపి రాజేష్ తో ఫోన్లో మాట్లాడిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**




ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ పట్టణంలోని శ్రీ బాలాజీ టౌన్షిప్ కాలనీలో డీటోనేటర్ల పేలుళ్ల ధాటికి ప్రజలు భయకంపితుయ్యారు. ఇండ్లలో నివసిస్తున్న జనం ఏం జరిగిందో తెలియక శబ్దం ధాటికి ఉన్నపలంగా బయటికి పరుగులు పెట్టిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు భీతిల్లిన కంఠంతో ఇవేం పేలుళ్లు? అని పోలీసుల ముందు మొరపెట్టుకోన్నారు. సంఘటన స్థలానికి షాద్ నగర్ పట్టణ ఎస్సై బలరాం తదితర సిబ్బంది చేరుకున్నారు. స్థానిక బిజెపి సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులతో కలిసి ఆయన చౌడమ్మ గుట్ట సంఘటన స్థలాన్ని సందర్శించారు. కాలనీవాసులను ప్రశాంతంగా బ్రతకనివ్వకుండా ఎందుకు ఇలా అడ్డగోలుగా డిటోనేటర్లు పేల్చుతున్నారని ప్రశ్నించారు.గుట్టపై పేలుళ్లు జరిగిన ఆడవాళ్లను ఎస్ఐ బలరాం కు మీడియా ప్రతినిధులకు చూపించారు. ప్రశాంతంగా బ్రతకనివ్వకుండా ఒకేసారి మమ్మల్ని చంపేయండి అంటూ కాలనీవాసులు పోలీసుల ముందు వాపోయారు. గుట్టమీద కొన్ని రాళ్లలో డిటోనేటర్లు అమర్చిన దృశ్యాలు కనిపించాయి.తీవ్ర శబ్దం ధాటికి ఇండ్లు కంపించాయని ఇళ్ళ నుండి బయటికి పరిగెత్తుకు వచ్చామని ఈ సంఘటన మూడు గంటల 20 నిమిషాల సమయంలో చోటుచేసుకుందని స్థానికులు సంతోష్, శివ, శంకరయ్య, శ్రీనాథ్,శ్రీపాల్ రెడ్డి, రమాదేవి తదితరులు పేర్కొన్నారు. ప్రతిరోజు పేలుళ్లు రియల్ వెంచర్ నిర్వాహకులకు దినచర్యంగా మారిందని తాము ఎంత చెప్పినా వినడం లేదని స్థానికులు పోలీసుల ముందు ఆవేదన చెందారు.

### శంషాబాద్ డిసిపికి పాలమూరు విష్ణు ఫోన్

శంషాబాద్ డిసిపి రాజేష్ కు సంఘటన స్థలం నుండి బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్లో మాట్లాడారు. జరిగిన సంఘటన గురించి వివరిస్తూ భారీ శబ్దంతో స్థానిక ప్రజలు భయపడ్డారని ఇప్పటికే తమ గృహాలపై రాళ్లు రప్పలు పడుతున్నాయని ఇండ్లకు పగుళ్లు కూడా వస్తున్నాయని ఇలాగే వదిలేస్తే ఏ క్షణమైనా తమ ప్రాణాలు కూడా పోవచ్చు అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పేల్చిన ఆనవాళ్లు ఇక్కడే ఉన్నాయని పోలీసు సిబ్బంది కూడా వచ్చారని దయచేసి ఈ పేలుళ్లను ఆపాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిసిపికి సూచించారు. తాను లిఖితపూర్వక ఫిర్యాదు చేయబోతున్నానని ఈ పేలుళ్లను వెంటనే ఆపే విధంగా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని డీసీపీకి ఫోను ద్వారా కోరారు. రిక్టర్ స్కేలు పై దాదాపు 5 తీవ్రతగా ఉంటుందని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిసిపికి తెలిపారు. గతంలో కూడా అనేకమార్లు ఫిర్యాదు చేశామని అయినా ఫలితం లేదని విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్లో తెలిపారు.

### భయంతో చచ్చే కన్నా.. ఒకేసారి చంపేయండి.

రోజూ భయంతో మానసికంగా పలుమార్లు చంపేసే కన్నా ఒకేసారి బాంబులు పెట్టి తమ ఇండ్లు కూలగొట్టి చంపేయాలని నిర్వాహకులతో స్థానికులు మొరపెట్టుకున్నారు. గుట్టపై చేరుకున్న స్థానికులు పలువురు అక్కడ పనిచేసే సిబ్బందితో తమ గోడును పోలీసులు, మీడియా ప్రతినిధుల ముందు వెళ్ళబోసుకున్నారు. ప్రతిరోజు పేలుళ్లు జరుగుతున్నాయని గతంలో కంటే ఇప్పుడే ఎక్కువ పేలుళ్లు వినిపిస్తున్నాయని స్థానికుడు శ్రీపాల్ రెడ్డి మీడియా ముందు వాపోయారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తమ గోడు ఆలకించే వారే లేరని విచారం వ్యక్తం చేశారు.స్థానిక మహిళ రమాదేవి మాట్లాడుతూ గుండె ఆగిపోయినంత పని అయ్యిందని తన కాళ్లు చేతులు ఆడటం లేదని ఇంత జరుగుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఇండ్ల మధ్య ఇలాంటి పేలుళ్లు అవసరమా? తమ ఇండ్లు కూలిపోయిన తమ ఆరోగ్యాలు దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోరా అని ఆమె మీడియా ముఖంగా నిర్వాహకులను ప్రశ్నిస్తున్నారు.

# చౌదరి గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రూటే సపరేటు..

## మొద్దు నిద్ర లేవయ్యా విధులకు హాజరు కావయ్యా..





ప్రజావినికిడి,(శంషాబాద్):
శంషాబాద్ మండలం చౌదరి గూడ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం లేదు గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో సర్వే నంబర్190లో ఒక ప్రైవేట్ వ్యక్తి పొలంలో డంపింగ్ చేయడం జరుగుతుంది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డంపింగ్ యార్డ్ ఉపయోగం లేకుండా పోయింది తడి చెత్త పొడి చెత్త వేరు చేయవలసిన పంచాయతీ కార్యదర్శి తడి చెత్త పొడి చెత్త వేరు చేయకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉన్నారంటే ఉన్నత అధికారులు ఏంచేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా తాగునీటి పైపుల లీకేజీలు నీరు కలుషితమై గ్రామంలో రోగాల బారిన పడే ప్రమాదం ఉంది పిచ్చి మొక్కలు చెత్తాచెదారం కారణంగా దోమలు స్వైర్య విహారం చేస్తున్నాయి పచ్చదనం పరిశుభ్రత అంటే ఇదేనా పంచాయతీ కార్యదర్శి మీరు మొద్దు నిద్ర నుండి లేవండి మీ విధులు మీరు నిర్వర్తించండి గ్రామాన్ని మురికివాడల చేద్దామనుకున్నారా గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత లేదు గ్రామంలో ఎటు చూసినా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు చెత్తాచెదారం గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకున్న పాపాన పోలేదు గ్రామంలో పరిశుభ్రత లేని కారణంగా డయేరియా మలేరియా చికెన్ గున్యా రోగాల బారిన పడే ప్రమాదం ఉంది మీకు గ్రామ సమస్యలు పట్టవా ఎస్సీ కాలనీలో బోరుబావి పక్కనే ఇందిరమ్మ కాలనీలో బోరుబావి పక్కనే పిచ్చి మొక్కలు మొలసిన అపరిశుభ్రత కారణంగా గ్రామస్తులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీకి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదు పత్తాలేని పంచాయతీ కార్యదర్శి ఉన్నట్టా లేనట్టా గ్రామంలో పిచ్చి మొక్కలు చెత్త చెదారం కలుషిత తాగునీరు తాగి గ్రామస్తులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది ఇప్పటికైనా ఉన్నత అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అందరి తరపున డిమాండ్ చేస్తున్న కమ్మదనం వినోద్ గౌడ్ మీడియా కు తెలిపారు.



ఇలాంటి దుస్థితిని చూస్తున్న కార్యదర్శి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి..
కమ్మదనం వినోద్ గౌడ్

# ఆటో కార్మికులకు గుద్దిబండగా తీసుకువచ్చిన చట్టాలను రద్దు చెయ్యాలి..

### ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్ ఖాన్..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఏఐటీయూసీ ఆటో రిక్ష డ్రైవర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా మహాసభలు నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యతితీలుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్,ఆటో యూనియన్ కార్యదర్శి కృష్ణమూర్తి లు పాల్గొనగా ఏఐటీయూసీ జండాను ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్ ఖాన్ ఎగురవెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర బీజేపీ ప్రభుత్వం హిట్ట అండ్ రన్ చట్టం తీసుకువచ్చి డ్రైవర్లను కనీసం నిరూపణ లేకుండా 6లక్షల మరియు జైలు శిక్ష వెయ్యడం అనగారికమని 6 లక్షల రూపాయిలు ఉంటే డ్రైవర్లుగా ఎందుకు కొనసాగుతారని ఇది కేవలం ఇన్సూరెన్స్




కంపెనీలకు లాభం తీసుకువచ్చి పేద మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చెయ్యడేమనని బీజేపీ ప్రభుత్వం కు పేద మధ్య తరగతి ప్రజల పై ప్రేమ ఉంటే వెంటనే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఫిట్నెస్,టాక్స్ పేరిట ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వమే ప్రమాద భీమా కల్పించాలని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని టాక్స్,సర్వీస్ చార్జీలను తగ్గించాలని కోరారు. బీజేపీ,కాంగ్రెస్,బి ఆర్ ఎస్ లాంటి అనేక బూర్జువా పార్టీలు కేవలం వాటి అధికారం కోసం యూనియన్ లు స్థాపిస్తాయని కానీ ఆయా పార్టీలు వారి అవసరాల కోసం పనిచేస్తాయే కాని వాటికి కార్మిక ఎజెండా ఉండవని కేవలం ఎర్రజండా అనుబంధ కార్మిక సంఘాలకు మాత్రమే కార్మిక రాజ్య దృష్టితో పనిచేస్తాయని కావున డ్రైవర్లు ఆయా రాజకీయ పార్టీలు వాటి రాజకీయ ఎజెండా తెలుసుకొని పనిచెయ్యాలని కోరారు.కార్మికుల కోసం ప్రజల కోసం విద్య,వైద్యం,నివసించడానికి ఇళ్లు,ఉద్యోగ భద్రత లాంటివి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వం లోనే సాధ్యమని కావున ఆటో డ్రైవర్లు కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలలో కృషి కోసం పనిచెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్,నాయకులు రాములు,బాబు,ఆటో యూనియన్ నాయకులు రాజకుమార్, రమేష్,పూర్ణచందర్,జహంగీర్,మస్తాన్,రాజమౌళి,చంద్రమౌళి,శ్రీనివాస్,కృష్ణ,శంకర్,మాజీ కౌన్సిలర్ నర్సయ్య,జిల్లాలోని పలు మండలాల నుండి ఆటో యూనియన్నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా.. ?

### రాష్ట్రంలో లంబాడీల భూముల గుంజుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్..

### ఈ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోవాలి..

ప్రజావినికిడి,(కొడంగల్):
పేరుకే లంబాడీలు ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ బిడ్డలుగా ప్రభుత్వంచే పిలువబడుతున్నారని, ఒకవైపేమో లంబాడీల భూములు అప్పనంగా గుంజుకొని ఫార్మ కంపెనీలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టబెడుతున్నారని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ ప్రశ్నించారు.ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ దుద్యాల మండలంలోని రోటి బండ తండాకు లంబాడి హక్కుల పోరాట సమితి ప్రతినిధి బృందంతో కలిసి సందర్శించారు. పులిచెర్ల తండా, గడ్డమీది తండా, మైసమ్మ గడ్డ తండా, ఈదులకుంట తండా, లగచర్ల హాకింపేట, పోలేపల్లి ఈర్లపల్లి గ్రామాల ప్రజలు కూడా ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని మూడవత్ రాంబల్ నాయక్ అన్నారు. ఎన్నికల సమయంలో లంబాడీలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేసుకున్న తర్వాత కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడి భూములను గుంజుకుంటూన్నారని వారు విమర్శించారు.



కొడంగల్ నియోజకవర్గంలో దుద్యాల మండలం, రోటి బండ తండా, గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు తండాలో సంబంధించిన భూములను గుంజుకొని ఫార్మ కంపెనీలకు ధారాధత్వం చేయాలని కుట్ర ఏదైతే ఉన్నదో వెంటనే ప్రభుత్వం వెనక్కి తగ్గాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఫార్మా కంపెనీల పేరు మీద ప్రశాంతంగా ఉన్నామా లంబాడి తండాలను కాలుష్యమయంగా చేయడానికి కుట్ర పన్నారని,నమ్ముకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని రాంబల్ నాయక్ తెలియజేశారు.ఈ చుట్టుపక్కల ఐదు తండాలకు సంబంధించిన భూములను భూమిని నమ్ముకుంటున్న లంబాడీలను ఈ ప్రాంతం నుండి వెళ్లగొట్టాలని కుట్ర ఏదైతే ఉన్నదో దీన్ని వెంటనే విరమించుకోవాలని ఫార్మా కంపెనీలు వ్యవసాయ ప్రాంతంలో పెట్టకూడదని ఫార్మా కంపెనీలు వ్యవసాయం చేయని ప్రాంతాలలో గుట్ట ప్రాంతంలో జననివాసాలకు దూరంగా ఉండే ప్రాంతాల్లో ఫార్మ కంపెనీలను పెట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తూ ఉన్నది.ఈ విధంగా ప్రభుత్వమే జి ఓ తీసి ఉన్నది కానీ నేడు రేవంత్ రెడ్డి ఈ కొడంగల్ నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఉంటూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారనీ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తమ పిల్లలను లంబాడి బిడ్డలను నాశనం చేయాలనుకోవడం ఇది తీరని అన్యాయం అని లంబాడి హక్కుల పోరాట సమితి భావిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతం నుండి ఫార్మా కంపెనీలను వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని లంబాడి పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.రాష్ట్రంలో వ్యవసాయం చేయని భూములు ఎన్నో ఉన్నాయి కానీ ఒక కుట్రపూరితంగా ఈ ప్రాంతం లంబాడి ప్రజల మీద ద్వేషంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడీలు అంటే గిట్టక లంబాడీలను ఈ ప్రాంతం నుండి ఎల్లగొట్టాలని ఏదైతే కుట్ర జరుగుతుందో ఆ కుట్రను తిప్పి కొట్టాలని హైదరాబాద్ చుట్టుపక్క ప్రాంతంలో లంబాడి భూములను మొత్తం ఇప్పటికే కొల్లగొట్టారనీ ఉన్న కొన్ని కొన్ని రియల్ ఎస్టేట్ పేరు మీద ఈరోజు హైదరాబాద్ చుట్టుపక్కల భూములను గుంజుకున్నారనీ అన్నారు.ఇప్పుడు శివారు ప్రాంతాల్లో కూడా లంబాడి భూములను భూములను రియల్ ఎస్టేట్ పేరు మీద మొత్తం భూములను గుంజుకొని వారికి వలస కూలీలుగా మార్చారు.అదే విధంగా ఫార్మా కంపెనీల పేరు మీద రియల్ ఎస్టేట్లో పేరు మీద రోడ్ల విస్తరణ పేరుమీద అన్ని మా లంబాడి భూములను లాగుకుంటే సహించేది లేదని లంబాడీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది.ఈ అన్ని విషయాలను పరిగణాలను తీసుకొని డిసెంబర్ నెలలో లంబాడి హక్కుల పోరాట సమితి భారీ బహిరంగ సభను తలపెట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తాదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజు నాయక్,గోపాల్ నాయక్,సేవియా నాయక్,విజయ్ నాయక్,లక్ష్మణ్ నాయక్,పాండు నాయక్,సేవాలాల్ టీవీ యజమాని మోహన్ నాయక్,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రజావినికిడి,(మహేశ్వరం):
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ కొత్తపేట్,వెంకటాపురం గ్రామ సరిహద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం కోసం సహకరించిన దాతలు అందరికీ కూడా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భారతమ్మ కొమురయ్య యాదవ్, కాన్టెస్టేడ్ కౌన్సిలర్ జిట్టా సంధ్యారాణి రాజ,ఆలయ కమిటీ అధ్యక్షుడు సిల్వేరి సాంబశివ, ఉపాధ్యక్షులు జిట్టరాజు,శ్రీనివాస్ యాదవ్,దండు శ్రీనివాస్,మేకల మల్లేష్ కాల్వ గణేష్ ముదిరాజ్,రాళ్ల బండి కుమార్ గౌడ్,తోట్ల శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ బేకారి గడ్డ లో ఘనంగా గ్యార్మి ఉత్సవాలు..



ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 125డివిజన్ శ్రీరామ్ నగర్ బేకారి గడ్డ లో గ్యార్మి ఉత్సవాలలో పాల్గొన కుత్బుల్లాపుర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్,గఫ్ఫార్,అబ్దు బకర్,రెహమాన్ ఖాన్, ఖలీమ్,అజయ్ మహేష్ సయ్యద్ ఖాజా,అహ్మద్,హౌస్ అన్వార్,అబ్దుల్ గఫ్ఫార్,రాబిన్,లతీఫ్ కుమార్,సలీమ్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాల్లో పాల్గొన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని సాయి బాబా నగర్ పుష్ప గిరి బస్తి శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయారారోగ్యాలతో ,సుఖ:సంతోషాలతో ఉండాలని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సొమ్మనగారి శ్రీధర్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి,రాజు చర్య,సిద్దనోల సంజీవ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి.సెక్రటరీ శ్రీనివాస్, అధ్యక్షులు జైపాల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## "యాదవ సదర్ సమ్మేళనం" పోస్టర్ విడుదల చేసిన చైర్మన్ వీర్లపల్లి శంకర్..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే సదర్ సమ్మేళనం పోస్టర్ ను ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విడుదల చేశారు. యాదవుల



సంస్కృతి సంప్రదాయాలకు పెట్టింది పేరని, ఇలాంటి సాంప్రదాయ బద్ధమైన కార్యక్రమాలు చేస్తే ప్రతి ఒక్కరిలో భేదాభిప్రాయం లేకుండా కల్మషాలకు తావివ్వకుండా ఐక్యమత్యంతో మెలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం సంతోషదాయకమని, పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈకా ర్యక్రమంలో షాద్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్,నక్క బాల్ రాజ్ యాదవ్, భగవాన్ దాస్ యాదవ్,పద్మారం వెంకటేష్ యాదవ్, వట్టెల లింగం యాదవ్, అరువ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# చంద్రయాన్-5 ప్రాజెక్ట్ చాలా భారీ మిషన్

**బెంగళూరు:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సంస్థ భవిష్యత్ లక్ష్యాలను వెల్లడించారు. రానున్న దశాబ్దంలో స్పేస్ ఎకానమీలో ప్రపంచ భాగస్వామ్యంలో భారత్ కనీసం10 శాతం మేర సహకారం అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం భారత్ 2 శాతం మేర సహకారాన్ని అందిస్తోందని ఆయన చెప్పారు. అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఆకాశవాణిలో (ఆల్ ఇండియా రేడియో) చేసిన స్మారక ఉపన్యాసంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేసినట్టు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది. పెద్ద, చిన్న అనేక పరిశ్రమలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని వ్యక్తం చేస్తున్నాయని, వారిని భాగస్వామ్యం చేసేందుకు తగిన కృషి చేస్తామని చెప్పినట్టు తెలిపింది. ఈ కంపెనీలకు సహాయం, మార్గదర్శకత్వం చేస్తున్నామని సోమనాథ్ వెల్లడించారు. రానున్న సంవత్సరాలలో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. అంతరిక్షానికి మనిషి పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్'ను 2026లో చేపట్టే అవకావం ఉందని ఆయన చెప్పారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 మరో రెండేళ్ల తర్వాత అంటే 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు.



**చంద్రయాన్-5పై కీలక ప్రకటన**

ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

చంద్రయాన్-5 ప్రాజెక్ట్ చాలా భారీ మిషన్ అని, ఈ ప్రాజెక్టులో భారత్ ల్యాండర్ అందించనుండగా, జపాన్ రోవర్‌ను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. చంద్రయాన్-3లోని రోవర్ బరువు కేవలం 27 కేజీలే ఉండగా.. చంద్రయాన్-5లో రోవర్ బరువు ఏకంగా 350 కిలోలు ఉండనుంది.

# డిజిటల్ అరెస్టులపై అవగాహన అవసరం

**న్యూఢిల్లీ:** డిజిటల్ అరెస్టుల పేరుతో అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఏ దర్యాప్తు సంస్థ కూడా ఫోన్ ద్వారా కానీ వీడియో కాల్ ద్వారా కానీ విచారణ చేపట్టదని స్పష్టం చేశారు. దీన్ని గమనించి పోలీసులు, ఏజెన్సీల పేరుతో సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి ఆదివారంనాడు ప్రసంగించారు. ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



"డిజిటల్ అరెస్టు మోసాల కింద కాలర్లు తమను తాము పోలీసులుగా, సీబీఐ, ఆర్‌బీఐ, నార్కోటిక్స్ అధికారులుగా పరిచయం చేసుకుంటారు. చాలా నమ్మకంగా మాట్లాడతారు. ఈ విషయాన్ని 'మన్ కీ బాత్'లో మాట్లాడమని ప్రజలు నన్ను కోరారు. దీనిపై మీరు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంది. మొదటి స్టెప్ మీ వ్యక్తిగత సమాచారం. కాలర్లు మొదట మీ సమాచారాన్ని రాబడతారు. భయం కలిగించడం రెండో స్టెప్. ఆలోచించే వ్యవధి కూడా ఇవ్వనంతగా భయపెడతారు. ఫలానా సమయం లోగా అంటూ ఒత్తిడి చేయడం మూడో స్టెప్. డిజిటల్ అరెస్టు బాధితుల్లో అన్ని వర్గాల వారు, అన్ని వయసుల వారు ఉన్నారు. కష్టపడి సంపాదించుకున్న లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వాళ్లు కూడా చాలా మందే ఉన్నారు. మీకు గనుక ఇలాంటి కాల్ ఏదైనా వస్తే అస్సలు భయపడవద్దు. ఏ దర్యాప్తు సంస్థ కానీ ఇలాటి ఫోన్, వీడియో కాల్స్ చేయదు" అని మోదీ తెలిపారు.

**రికార్డు చేయండి**

డిజిటల్ సెక్యూరిటీ కోసం 3 జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని తెలిపారు. "ఆగండి, ఆలోచించండి, చర్య తీసుకోండి" అనేవి మూడు స్టెప్స్ అని చెప్పారు. వీలుంటే స్క్రీన్ షాట్ తీసుకోండి, కాలర్ మాటలు రికార్డు చేయండి. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఫోన్లలో బెదిరించడం కానీ, డబ్బులు డిమాండ్ చేయడం కానీ ఉండదు.. అని ప్రధాని తెలిపారు. డిజటల్ అరెస్టుల పేరుతో ఎవరైనా భయపెడితే నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ 1930కి ఫోన్ చేయాలని, సైబర్ క్రైమ్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. డిజిటల్ అరెస్టు అనేది చట్టంలో లేదని, ఇదొక మోసమని, నేరస్తులు చేసే పని అని ప్రధాని వివరించారు. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు అన్ని దర్యాప్తు సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పారు. దర్యాప్తు సంస్థలు వేలాది వీడియో కాలింగ్ ఐడీలను, లక్షల్లో సిమ్ కార్డులు, మొబైల్ ఫోన్లు, బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేసినట్టు చెప్పారు. దర్యాప్తు సంస్థలు వాటి పని అవి చేసినప్పటికీ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోదీ వివరించారు.

# దుర్గామాత ఆలయ పునరుద్ధరణంలో పాల్గొన్న కొలన్ సుభాష్‌రెడ్డి,నాలగూడెం మల్లారెడ్డిలు





**రాజేంద్రనగర్,అక్టోబర్ 27** హైదర్‌గూడ అతి పురాతన దుర్గామాత ఆలయంలో కొలువుదీరిన అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కొలన్ సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డిలు అన్నారు.హైదర్‌గూడ అతి పురాతన దుర్గామాత దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అందులో భాగంగా గణపతి,నవగ్రహ పూజ,అభిషేకం,హోమం చేసి గర్భాలయంలో ఉన్న పురాతన విగ్రహాన్ని గోమాత ద్వారా తీయడం వంటి పూజలను నిర్వహించారు. ఈ మేరకు ప్రత్యేకంగా మహేష్ పంతులు,భవాని పంతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో మేడం రామేశ్వరరావులు,శెట్టిగారి వసంత రావు,సుజాత దంపతులు,శెట్టి గారి రమేష్, శెట్టిగారి నరేందర్,మొండ్ర నరసింహ,భక్త సమాజం అధ్యక్షులు బర్ల మల్లారెడ్డి,మొండ్ర కొమురయ్య, వనం నరసింహ,సవాద విజయ్ కుమార్,మ్యాడం జెవంత్,కుమ్మరి కళావతి,సిహెచ్ రవి,శ్రీను,కె.హరి, శ్రీశైలం,కరుణాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## టీ కాచి అందించిన మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్.. వీడియో వైరల్



భోపాల్: మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ స్వయంగా టీ కాచారు. ఆయన వెంట ఉన్న కొందరికి ఆ టీ ఇచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సీఎం మోహన్ యాదవ్ ఆదివారం సాత్నాలోని చిత్రకూట్ ధామ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఒక టీ స్టాల్ వద్ద ఆయన ఆగారు. తాను టీ తయారు చేయవచ్చా? అని అక్కడున్న మహిళను అడిగారు. ఆమె సంతోషం వ్యక్తం చేయడంతో బారికేడ్ దాటి టీ స్టాల్ వద్దకు వెళ్లారు. టీ కోసం అల్లం దంచారు. టీ స్టాల్ మహిళ పేరు అడగ్గా 'రాధ' అని ఆమె చెప్పింది. కాగా, సీఎం మోహన్ యాదవ్ ఎప్పుడైనా మీ కోసం టీ చేశారా అని ఆయన భార్య సీమా యాదవ్‌ను అక్కడున్న వారు అడిగారు. దీనికి సమాధానం చెప్పాలని మోహన్ యాదవ్‌తో ఆమె అన్నది. 'ఆమె నా సోదరి, నువ్వు కాదుగా, సోదరుడు సోదరికి టీ తాగిస్తాడు' అని అన్నారు. ఆ తర్వాత టీ అమ్మే మహిళకు డబ్బులు ఇచ్చారు. కప్పుల్లో టీ పోసి అక్కడున్న వారికి అందజేశారు. అనంతరం స్థానిక ఉత్పత్తులను కూడా ఆయన కొనుగోలు చేశారు. డిజిటల్ మోడ్‌లో చెల్లించారు. సీఎం మోహన్ యాదవ్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## బీజేపీ మా సైద్ధాంతిక విరోధి... డీఎంకే మా రాజకీయ ప్రత్యర్థి



**చెన్నై, అక్టోబర్ 27:** తనను సినిమా ఆర్టిస్ట్ అంటూ కొందరు పేర్కొంటున్నారని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ తమిళ హీరో విజయ్ పేర్కొన్నారు. అయితే తమిళనాట ఎంజీఆర్.. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారని ఈ సందర్భంగా విజయ్ గుర్తు చేశారు. ఆదివారం విళుపురం జిల్లా విక్రవాండి సమీపంలోని వి.సాలైలో మహానాడును విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాసభకు లక్షలాది మంది ప్రజలు, విజయ్ అభిమానులు పోటెత్తారు. ఈ సందర్భంగా హీరో విజయ్ మాట్లాడుతూ.. పెరియార్ ఈవీ రామసామి, కె. కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలై అమ్మాళ్ వేసిన బాటలోనే తమిళగ వెట్రి కజగం (టీవీకే) పయనిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రకటించారు. సినిమాల్లో హీరోగా నటిస్తూ తాను అత్యున్నత శిఖరాల్లో అధిరోహించానన్నారు. అలాగే అత్యధిక పారితోషకం తీసుకుంటూ.. మీ అందరిని నమ్మి రాజకీయాల్లోకి వచ్చానని హీరో విజయ్ వెల్లడించారు. తన ఈ రాజకీయ ప్రయాణంలో మహిళలు కీలక పాత్ర పోషించబోతున్నారని తెలిపారు. అయితే నీట్ సమస్య కారణంగా చనిపోయిన అరియలూరు విద్యార్థిని అనిత ఆత్మహత్యను ఈ సందర్భంగా హీరో విజయ్ గుర్తు చేసుకున్నారు. ఈ ప్రసంగంలో భాగంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకేతోపాటు కేంద్రంలోని బీజేపీపై విజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అయితే ఈ సభ ప్రారంభంలో హీరో విజయ్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ.. రాజకీయాల్లో మనం చిన్నపిల్లలమంటూ చాలా మంది వ్యాఖ్యానించారన్నారు. కానీ మనం ఆత్మవిశ్వాసంతో రాజకీయం అనే పాముతో ఆడుకునే పిల్లలమని అభివర్ణించారు. తమిళనాడు అసెంబ్లీకి 2026లో ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో తమను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ప్రజలపై తమకు అచంచలమైన విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. ఒక వేళ పార్టీలు తమతో పొత్తు పెట్టుకోవాలనుకుంటే వారికి ప్రభుత్వంలో భాగస్వామిని చేస్తామని టీవీకే అధినేత, హీరో విజయ్ స్పష్టం చేశారు.

## ఉభయ సభల సంయుక్త సమావేశం

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నవంబరు 26 నాటికి 75 వసంతాలు పూర్తవుతున్న నేపథ్యంలో రాజ్యసభ, లోక్‌సభ ఉమ్మడి సమావేశం జరగనుంది. ఈ మేరకు శనివారం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. నవంబరు 26న పార్లమెంటులోని సంవిధాన్ సదాన్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశం జరగనుందని అధికారులు తెలిపారు. 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది. కాగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ పుట్టిన రోజు 2015 ఏప్రిల్ 14 సందర్భంగా నవంబరు 26ను జాతీయ న్యాయదినోత్సవంగా కేంద్రం ప్రకటించింది.

## 'నరకాసురుడిలా జీవించండి'.. ఉదయనిధి దీపావళి శుభాకాంక్షలపై బీజేపీ స్పందన



చెన్నై: తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అయితే 'విశ్వాసం ఉన్నవారికి' అంటూ ట్విస్ట్ ఇచ్చారు. డీఎంకే ప్లాటినం జూబ్లీ వేడుకల నేపథ్యంలో ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన (డీఎంకే) ప్లాటినమ్ జూబ్లీ వేడుకలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అలాగే విశ్వాసంతో జరుపుకునే వారికి 'దీప ఒలి తిరునాల్' (దీపావళి శుభాకాంక్షలు)' అని అన్నారు. బీజేపీ నేత నారాయణన్ తిరుపతి దీనిపై స్పందించారు. 'నమ్మకం లేని వారు నరకాసురుడిలా జీవించాలని నా శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. కాగా, రాముడు అరణ్యవాసం పూర్తి చేసి సీతాదేవితో అయోధ్యకు తిరిగి రావడానికి సూచనగా ఉత్తరాది భారత్‌లో దీపావళిని జరుపుకుంటారు. అయితే రాక్షస రాజైన నరకాసురుడిపై శ్రీకృష్ణుడు, సత్యభామ సాధించిన విజయానికి గుర్తుగా దక్షిణ భారతీయులు దీపావళిని జరుపుకుంటారు. మరోవైపు 'హేతువాద' విశ్వాసాలకు అనుగుణంగా వ్యవహరించే డీఎంకే నేతలు సాధారణంగా పండుగ శుభాకాంక్షలు చెప్పేందుకు దూరంగా ఉంటారు. దివంగత నేత ఎం కరుణానిధి కూడా ఎప్పుడూ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు చెప్పలేదు. అయితే దీనికి భిన్నంగా డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. 'విశ్వాసం ఉన్నవారికి' అంటూ ట్విస్ట్ ఇచ్చారు. కాగా, హిందువుల పండుగలను విస్మరిస్తున్నారంటూ డీఎంకేపై బీజేపీ తరచుగా మండిపడుతున్నది.

## బెంగాల్‌లో శాంతి నొలకొనాలంటే సరిహద్దు చొరబాట్లు ఆగాలి




**కోల్‌కతా:** బంగ్లాదేశ్ నుంచి ఇండియాకు అక్రమ వలసలతో దేశంలో శాంతికి విఘాతం కలుగుతోందని కేంద్ర హోమంత్రి అమిత్‌షా ఆందోళన వ్యక్తం చేశారు. సరిహద్దు చొరబాట్లను నిలిపివేస్తేనే పశ్చిమబెంగాల్ లో శాంత నెలకొంటుందని అన్నారు. బెంగాల్‌లో ఇండియా-బంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్ వద్ద కొత్త ప్యాసింజర్ టెర్మినల్ భవనాన్ని ఆయన ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలకు కళ్లెం వేస్తామని హామీ ఇచ్చారు. "సరిహద్దులు అతిక్రమణను అడ్డుకునేందుకు చట్టపరమైన మార్గం లేనప్పుడు అక్రమ వలసలు చోటుచేసుకుంటాయి. అక్రమ వలసలు ఇండో-బంగ్లాదేశ్ శాంతికి విఘాతం. బెంగాల్ ప్రజలకు నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. 2026లో మార్పును కోరుకోండి. మేము ఈ చొరబాట్లకు అడ్డుకట్ట వేస్తాం. చొరబాట్లు ఆగిపోతేనే బెంగాల్‌లో శాంతి సాధ్యం" అని అమిత్‌షా స్పష్టం చేశారు. పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్ వద్ద టెర్మినల్ భవన నిర్మాణానికి రూ.500 కోట్లు వెచ్చించారు. బెంగాల్‌లో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్టులు చాలా ముఖ్యమని అమిత్‌షా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య కనెక్టివిటీ, సత్సంబంధాల మెరుగుగు ల్యాండ్ పోర్టులు అవసరమని అన్నారు. ఇందువల్ల ఉభయదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలోపేతమవుతాయని చెప్పారు. బెంగాల్ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపుతున్న నిధులను టీఎంసీ ప్రభుత్వం దోచుకుంటోందని ఆయన ఆరోపించారు. గత పదేళ్ల ఎన్డీయే హయాంలో బెంగాల్‌కు రూ.56,000 కోట్లు ఇచ్చిందని, ఆ సొమ్ము ఎన్‌ఆర్‌ఈజీఏ లబ్దిదారులకు ఇచ్చారా? తృణమూల్ కాంగ్రెస్ వర్కర్ల చేతుల్లోకి వెళ్లిపోయాయా? అని తాను ఈరోజు ప్రశ్నిస్తున్నానని అన్నారు. దీనిపై దయచేసి ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. 2026లో రాజకీయ మార్పును రాష్ట్రంలో తీసుకురావాలని ప్రజలకు అమిత్‌షా పిలుపునిచ్చారు.

## ఢిల్లీ మార్కెట్‌లో చైనీస్ మొబైల్ ఫోన్ జామర్లు.. షాపు ఓనర్ అరెస్ట్



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని మార్కెట్‌లో చైనీస్ మొబైల్ ఫోన్ జామర్లను పోలీసులు గుర్తించారు. భద్రతకు ముప్పు కలిగించే వీటిని అక్రమంగా అమ్మేందుకు ఉంచిన ఆ షాపు యజమానిని అరెస్ట్ చేశారు. పాలికా బజార్‌లోని షాపు యజమాని రవి మాథుర్‌కు ఈ పరికరాలను విక్రయించడానికి లైసెన్స్, తగిన పత్రాలు లేవని పోలీసులు తెలిపారు. అతడ్ని ప్రశ్నించగా ఢిల్లీలోని లజ్‌పత్ రాయ్ మార్కెట్ నుంచి రూ. 25,000 చొప్పున రెండు చైనా తయారీ మొబైల్ ఫోన్ జామర్‌లను కొనుగోలు చేసినట్లు చెప్పారు. వాటిని అధిక ధరకు విక్రయించేందుకు షాపులో ఉంచాడని పోలీసులు వివరించారు. దీని గురించి టెలికమ్యూనికేషన్ విభాగానికి సమాచారం అందించినట్లు తెలిపారు. ఢిల్లీలోని ఇతర మార్కెట్లలో కూడా సోదాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా, మొబైల్ ఫోన్ జామర్లు 50 మీటర్ల వరకు మొబైల్ సిగ్నల్స్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, సమీపంలోని అన్ని సెల్యూలర్ యాక్టివిటీస్‌ను నిరోధిస్తాయి. అలాగే ఆ ప్రాంతంలోని అన్ని మొబైల్స్ నెట్‌వర్క్‌ను, యాక్టివ్ కాల్స్‌ను బలవంతంగా డిస్‌కనెక్ట్ చేస్తాయి. దీంతో మొబైల్ ఫోన్లలో 'నో నెట్‌వర్క్' గుర్తు కనిపిస్తుంది. మరోవైపు ఈ జామర్ల వల్ల నేరాలు జరిగిన ప్రాంతాల్లో ఎలాంటి కమ్యూనికేషన్ జరిగిందో అన్నది పోలీసులు ట్రాక్ చేయలేరు. ఈ నేపథ్యంలో భద్రతకు ముప్పు కలిగించే వీటిని అనధికార వ్యక్తులు వినియోగించడం, విక్రయించడాన్ని నిషేధించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం నిర్దిష్ట లైసెన్స్, పత్రాలు కలిగిన అధీకృత ప్రభుత్వ, రక్షణ శాఖ అధికారులు మాత్రమే మొబైల్ జామర్లు వినియోగించేందుకు అనుమతి ఉంటుంది.

# సినిమా ఎడిటర్‌గా మారిపోయిన కథానాయకుడు



ఇంతకు ముందు హీరోగా పలు చిత్రాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్న సీనియర్ నటుడు నరేష్ విజయకృష్ణ తనయుడు నవీన్ విజయకృష్ణ ఇప్పుడు ఓ సినిమాకు ఎడిటర్‌గా మారాడు. నవీన్ గతంలో కూడా పలు ట్రైలర్ కట్‌లు చేసి అందరి చేత ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల సాయి దుర్గా తేజ్ (సాయి ధరమ్ తేజ్) నటించిన సత్య అనే షార్ట్‌ఫిల్మ్‌కు దర్శకత్వం కూడా వహించారు.సైనికుల త్యాగాల గురించి, దేశభక్తి నేపథ్యంలో రూపొందించిన ఈ షార్ట్ ఫిల్మ్‌ను పలు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో కూడా ప్రదర్శించారు. తాజాగా నవీన్ విజయ కృష్ణ, సాయిధరమ్ తేజ్ నటిస్తున్న 'ఎస్‌డీటీ -18' చిత్రానికి ఎడిటర్ మారాడు. రోహిత్ కేపీ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ చిత్ర నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రానికి నవీన్ ఎడిటర్‌గా ఆన్‌బోర్డ్ కావడంపై హీరో సాయి దుర్గా తేజ్ ట్విట్టర్ వేదికగా తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ''నా సోదరుడు, నా స్నేహితుడు నాకెరీర్‌లో అత్యంత కీలకంగా భావిస్తున్న నా 'ఎస్‌డీటీ -18' చిత్రానికి జాయిన్ కావడం ఆనందంగా ఉంది. నా కోసం ఎప్పుడూ ఓ పిలుపు దూరంలోనే ఉండే ఇలాంటి స్నేహితుడు నా కోసం ఏమైనా చేస్తాడని మరోసారి ప్రూవ్ చేశాడు" అంటూ తన ఎక్స్ ఖాతాలో సాయి దుర్గా తేజ్ పోస్ట్ చేశాడు. లక్ష్మీ మీనన్ నాయికగా నటిస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

# మంచు లక్ష్మి.. లుక్కు మాత్రం వేరే లెవల్





మంచు లక్ష్మి.. సోషల్ మీడియాలో కొద్దిరోజులుగా ఎలా సందడి చేస్తున్నారో అందరికీ తెలిసిందే. యూట్యూబ్ ఛానల్ లో సంప్రదాయబద్ధమైన వీడియోలు పోస్ట్ చేస్తున్న మంచు డాటర్.. ఇన్ స్టాగ్రామ్ లో మాత్రం సెగలు పుట్టించే ఫోటోస్ ను షేర్ చేస్తున్నారు. వేరే లెవెల్ లో హీట్ పుట్టిస్తున్నారు. అందాల ఆరబోతకు వయసుతో సంబంధం లేదన్నట్లు తన గ్లామరస్ పిక్స్ తో అలరిస్తున్నారు. ఓ రేంజ్ లో ఫాలోవర్స్ పెంచుకుంటున్నారు. నాలుగు పదుల వయసులో క్రేజీ అండ్ వెరైటీ డ్రెస్సుల్లో మైమరపిస్తున్నారు. కిల్లింగ్స్ లుక్స్ తో మైండ్ బ్లాక్ చేస్తున్నారు. స్టన్నింగ్ పోజులతో ఫిదా చేస్తున్నారు. కుర్రాళ్ల కళ్లను తన వైపు తిప్పుకునేలా చేస్తున్నారు. రెగ్యులర్ గా కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తున్నారు. రీసెంట్ గా కాలేజీ అమ్మాయిలు, మోడల్స్ వేసుకునే ఔట్ ఫిట్స్ లో ఒంపుసొంపులతో ఆకట్టుకుంటున్నారు. అలా ఎప్పటికప్పుడు ఆమె ట్రెండింగ్ లోనే ఉంటున్నారు. తాజాగా ఓ ఇంగ్లీష్ మ్యాగజైన్ కవర్ పేజీపై దర్శనమిచ్చారు మంచు లక్ష్మి. గ్రాండియర్ లైఫ్ స్టైల్ అక్టోబర్ ఎడిషన్ కవర్ పేజీపై కనిపించారు. అందులో గ్రీన్ కలర్ కోట్ వేసుకుని వేరే లెవెల్ లో ఉన్నారు. తన లుక్స్ తో హీట్ పుట్టిస్తున్నారు. తన అందాలతో సింపుల్ గా ఫ్లాట్ చేస్తున్నారు. ఓర చూపుతో మాయ చేస్తున్నారు. అందుకు సంబంధించిన ఫోటోను మ్యాగజైన్ నిర్వాహకులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. తెగ వైరల్ అవుతోంది. గ్రాండియర్ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ నిర్వాహకులు పెట్టిన పోస్ట్ కు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. పిక్ అదిరిపోయిందని కామెంట్లు పెడుతున్నారు. మేడమ్ సార్ మేడమ్ అంతే అని కామెంట్స్ పెడుతున్నారు. మంచు లక్ష్మి కవర్ పేజీ ఫోటోకు ఫిదా అయ్యామని చెబుతున్నారు. కొందరు తమ ఇన్ స్టా స్టోరీస్ లో మ్యాగజైన్ నిర్వాహకులు పోస్ట్ చేసిన పిక్ ను షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం మంచు లక్ష్మి ఫోటో నెట్టింట బాగా ట్రెండ్ అవుతోంది. అదే సమయంలో రీసెంట్ గా హైదరాబాద్ నుంచి ముంబై షిఫ్ట్ అయిన మంచు లక్ష్మి.. బాలీవుడ్ లో వరుస ప్రాజెక్టుల్లో అవకాశాలు అందుకోవాలని చూస్తున్నారు. తెలుగులో నటించిన ఆదిపర్వం మూవీతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 1974 - 1990 మధ్య కాలంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఆ మూవీ.. నవంబర్ 8వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది. మరి ఆ సినిమాతో మంచు లక్ష్మి ఎలా ఆకట్టుకుంటారో వేచి చూడాలి.

# సగటు మనిషి జీవితం. లక్కీభాస్కర్.

సగటు మనిషి జీవితం. అందరికీ నచ్చుతుంది' అని దుల్కర్ సల్మాన్ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన చిత్రం లక్కీభాస్కర్.మీనాక్షి చౌదరి కథానాయిక. వెంకీ అట్లూరి దర్శకుడు. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 31న సినిమా విడుదల కానుంది.ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ జరిగింది. అతిథుల్లో ఒకరైన దేవరకొండ విజయ్ మాట్లాడుతూ 'యాక్టర్ అవ్వకముందు దుల్కర్ సినిమాలు చూస్తూ ఉండేవాడ్ని. దుల్కర్‌తో మహానటి, కల్కి సినిమాలు చేశా. కానీ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోలేదు.త్వరలో ఆ కోరిక తీరుతుందనుకుంటున్నా. 'లక్కీభాస్కర్' పెద్ద హిట్ అవ్వాలి' అని ఆకాంక్షించారు. మరో అతిథి త్రివిక్రమ్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూశాను. వెంకీ ఈ కథను డిజైన్ చేసిన తీరు వండర్.ఇందులోని ప్రతి పాత్రా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఇక దుల్కర్ వేరే లెవల్. ఇప్పటివరకూ చూసిన దుల్కర్ వేరు. ఇందులోని దుల్కర్ వేరు.' అన్నారు. ఇంకా దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, రాంకీ, మానసా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దిల్ రాజు రిక్వెస్ట్‌ను యాక్సెప్ట్ చేయని హీరో వెంకటేశ్!



సాధారణంగా సినిమాలకు సంక్రాంతి సీజన్ ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తుంటారు నిర్మాతలు. ముఖ్యంగా అగ్రహీరోలు, యువ క్రేజీ కథానాయకులు తమ సినిమాలు సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తుంటారు. 2025 సంక్రాంతికి కూడా ఈ పోటీ ఉంది. మొదట్లో చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రాన్ని సంక్రాంతికి జనవరి 10న విడుదల చేయాలని అనుకున్నారు నిర్మాతలు. అయితే చిత్రీకరణతో పాటు నిర్మాణానంతర పనులు పెండింగ్ ఉండటంతో ఆ ఆలోచనను విరమించుకున్నారు.

ఇక ఇప్పటి వరకు సరైన విడుదల డేట్ కోసం వెయిట్ చేస్తున్న రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' చిత్రం 'విశ్వంభర' సంక్రాంతి ప్లేస్‌ను భర్తీ చేసింది. అయితే 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని నిర్మిస్తున్న దిల్ రాజు అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా 'సంక్రాంతికి వస్తున్నాం' అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముందు నుంచి కూడా ఈ చిత్రం సంక్రాంతినే టార్గెట్ చేసింది. కాగా ఇప్పుడు ఈ సంక్రాంతి సీజన్‌లో దిల్ రాజు సంస్థ నుండే రెండు చిత్రాలు వస్తున్నాయి. అయితే తన చిత్రానికి తానే పోటీగా ఉండటం ఇష్టం లేని దిల్ రాజు... వెంకటేశ్ చిత్రాన్ని వాయిదా వేయాలని దర్శకుడు, హీరోను రిక్వెస్ట్ చేశాడని తెలిసింది. కానీ అనిల్ రావిపూడితో పాటు హీరో వెంకటేశ్ కూడా ఈ ప్రతిపాదనకు ఒప్పుకోలేదని సమాచారం. సంక్రాంతి లాంటి మంచి సీజన్‌ను వదులుకోవడం తమకు ఇష్టం లేదని నిర్మాతకు చెప్పారట. దాదాపు తొంబై శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఇటీవల డబ్బింగ్ పనులు కూడా ప్రారంభించింది. ఐశ్వర్య రాజేశ్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో హీరోయిన్ మీనాక్షి చౌదరి, హీరో వెంకటేశ్ ఎక్స్ గర్ల్‌ఫ్రెండ్‌గా కనిపించబోతుంది. ఈ ట్రయాంగిల్ క్రైమ్ డ్రామాకు తన మార్క్ వినోదాన్ని జోడించి అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు.

# చీరలో మెరిసిపోతున్న అందాల మీనాక్షి మీనాక్షి చౌదరి





మీనాక్షి చౌదరి తన తాజా ఫోటోషూట్ లో అందరిని ఆకట్టుకునేలా కనిపించారు. ఆమె ధరించిన తెల్ల చీరలో చూడచక్కని అందంతో మెరిసిపోతున్నారు. ఈ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, "%ఖీవవశ్రీఱఅస్త్ర ఝంవవఅ%" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. టాలీవుడ్ లో తన గ్లామర్ మరియు స్టైలిష్ లుక్స్ తో మెప్పిస్తున్న ఈ బ్యూటీ, తన ట్రెడిషనల్ లుక్ లో కూడా అంతే ఆకర్షణీయంగా ఉంటుందని మరోసారి రుజువు చేశారు.మీనాక్షి చౌదరి కెరీర్ విషయానికి వస్తే, ఆమె ఇటీవలే పలు చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అక్కినేని సుశాంత్ సరసన 'ఇచ్చట వాహనములు నిలపరాదు' చిత్రం ద్వారా తెరపై అడుగుపెట్టిన ఈ అందాల రాశి, ఆ తరువాత రవితేజతో 'ఖిలాడి' లో నటించి తన గ్లామర్ షోతో అందరినీ మెప్పించారు. కానీ, ఆ సినిమా ఆశించినంత హిట్ అవ్వకపోయినా, మీనాక్షికి ప్రేక్షకులలో మంచి గుర్తింపు తీసుకొచ్చింది.ఆమె నటించిన 'హిట్ 2' చిత్రం మంచి విజయాన్ని సాధించడంతో ఆమెకు మంచి అవకాశాలు వచ్చాయి. గ్లామర్ పాత్రల్లోనే కాకుండా నటనకు కూడా స్కోప్ ఉన్న పాత్రల్లో ఆమె మెరవడం ఆమెకు మరింత మంచి పేరును తీసుకొచ్చింది. మహేష్ బాబు 'గుంటూరు కారం', విజయ్ 'ది గోట్' వంటి చిత్రాల్లో నటించింది. ఇక ఆమె రీసెంట్ గా నటించిన 'లక్కీ భాస్కర్' చిత్రంలో కూడా నటిస్తున్నారు. దీపావళి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం, ఆమెకు మంచి హిట్ అందించే అవకాశం కల్పిస్తుందని అందరూ భావిస్తున్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్‌తో 'మెకానిక్ రాకీ' లోనూ, మెగా హీరో వరుణ్ తేజ్ సరసన 'మట్కా' చిత్రంలోనూ నటిస్తున్నారు. వీటితో పాటు, విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న మరో చిత్రంలోనూ మీనాక్షి నటిస్తున్నారుమీనాక్షి చౌదరి ఇంత వరకూ తాను చేసిన సినిమాల్లో నటనతో మాత్రమే కాకుండా తన గ్లామర్, స్టైల్, ప్రత్యేకతతో ప్రేక్షకుల మనసులను దోచుకున్నారు. ప్రస్తుతం ఆమె తన కెరీర్ లో మంచి స్థాయికి చేరుకోవాలని, వరుసగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.






Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613